RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

శనివారం 5 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : ఈథ సుజాత | సంపుటి : 12 | సంచిక : 363 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

## ఒవైసీ సోదరులు దేశ భక్తులు ఎలా అవుతారు..?



- భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు
- 'వందేమాతరం ఆలపించని వారు దేశభక్తులు ఎలా అవుతారో ముఖ్యమంత్రి చెప్పాలి
- అసలు దేశభక్తి సర్టిఫికెట్ ఇవ్వడానికి రేవంత్‌రెడ్డి ఎవరు?
- అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి మద్దతునిచ్చే అసదుద్దీన్ ఒవైసీ.. కొత్తగా రేవంత్ రెడ్డికి మద్దతు ఇస్తున్నాం అనడం విడ్డూరంగా ఉంది.

హైదరాబాద్

ఒవైసీ సోదరులు దేశ భక్తులు ఎలా అవుతారని సీఎం రేవంత్ రెడ్డిని భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు ప్రశ్నించారు. భాజపా జాతీయ కోఆర్డినేటర్‌గా నియమితులైన విష్ణువర్ధన్ రెడ్డి ఆత్మీయ సత్కార సభకు రామ చందర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. "వందేమాతరం ఆలపించని వారు దేశభక్తులు ఎలా అవుతారో ముఖ్యమంత్రి చెప్పాలి. అసలు దేశభక్తి సర్టిఫికెట్ ఇవ్వడానికి రేవంత్‌రెడ్డి ఎవరు? అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీకి మద్దతునిచ్చే అసదుద్దీన్ ఒవైసీ.. కొత్తగా రేవంత్ రెడ్డికి మద్దతు ఇస్తున్నాం అనడం విడ్డూరంగా ఉంది. - మిగతా3లో



## జంతర్ మంతర్ నిరసనకారులపై పోలీసుల దాడి బాధాకరం

- సుప్రీంకోర్టు జడ్జి
- జంతర్ మంతర్ ఘటనపై సుప్రీంకోర్టు జడ్జి భుయాన్ స్పందన
- పోలీసుల చర్యలు దిగ్భ్రాంతి కలిగించాయని వ్యాఖ్య
- 'నిరసనకారులు, ప్రదర్శనకారులపై పోలీస్ యువ అధికారులు దాడి చేయడం బాధాకరమైన విషయం

## నిర్మాణాల నాణ్యతలో రాజీపడొద్దు

- కొడంగల్‌లో పలు అభివృద్ధి పనులు పరిశీలించిన సీఎం
- కొడంగల్ నియోజకవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన
- మద్దూరులో, హకీంపేట, దౌల్తాబాద్‌లలో అభివృద్ధి పనుల పరిశీలన
- భవిష్యత్ అవసరాల దృష్ట్యా నిర్మాణాలు ఉండాలని సూచించిన సీఎం



హైదరాబాద్

కొడంగల్‌ను అభివృద్ధి బాట పట్టించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ దిశగా ముందుకెళ్తున్నారు. అధికారులతో నిరంతర పర్యవేక్షణతో పాటు సీఎం సైతం వరుస పర్యటనలతో పనుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. మొదట నారాయణపేట జిల్లా మద్దూరు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి నిర్మాణంలో ఉన్న డిగ్రీ కళాశాలను పరిశీలించారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా నిర్మాణాలు ఉండాలని అధికారులకు సూచించారు. నిర్ణీత గడువులోగా భవన నిర్మాణం పూర్తి చేయాలన్నారు. అక్కడి నుంచి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను పరిశీలించిన ముఖ్యమంత్రి నిర్మాణం - మిగతా3లో

## విద్యుత్ ఉత్పత్తి కోసమే నీటిని విడుదల చేయొద్దు


- జలాశయాల్లో తగినంత నీళ్లు లేవు, పొదుపుగా వాడుకోండి
- తెలుగు రాష్ట్రాలకు కేఆర్ఎంబీ సూచన
- పోతిరెడ్డిపాడు నుంచి నీటి విడుదల నియంత్రించాలన్న కేఆర్ఎంబీ
- రెండు రాష్ట్రాల తాగునీటి అవసరాలను పరిగణలోకి తీసుకోవాలన్న కేఆర్ఎం




## నేపాల్ వరద బాధితులకు అండగా కేంద్రం



- మృతదేహాల గుర్తింపునకు డీఎన్ఏ పరీక్షల సాయం
- నేపాల్ వరదల్లో గల్లంతైన వారి కోసం భారత్ కీలక నిర్ణయం
- బాధితుల సమీప బంధువులకు ఉచితంగా డీఎన్ఏ ప్రొఫైలింగ్
- కేంద్ర, రాష్ట్ర ఫోరెన్సిక్ ల్యాబ్‌ల సేవలు అందుబాటులోకి
- గుర్తుతెలియని మృతదేహాలతో డీఎన్ఏ సరిపోల్చే అవకాశం



## జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతం

- జియోసింక్రోనస్ కక్ష్యలోకి దేశ మొట్టమొదటి ఇమేజింగ్ శాటిలైట్
- ఈవోఎస్-05 ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రవేశపెట్టిన జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్
- ఈవోఎస్-05ను జియోసింక్రోనస్ కక్ష్యలోకి ప్రవేశపెట్టిన ఇస్రో
- శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం రెండో లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగం

## మంత్రుల్లో కొత్త టెన్షన్!

- మంత్రిమండలి మార్పులు, చేర్పులపై ఉత్కంఠ
- మరోసారి ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ అధిష్ఠానంతో చర్చించనున్నట్లు సమాచారం
- జరగబోయేది కేబినెట్ విస్తరణా? శాఖల మార్పులా? లేదంటే మొత్తం ప్రక్షాళనా?
- కొండా సురేఖ బర్తరఫ్ నేపథ్యంలో కాంగ్రెస్ రాజకీయం మరింత వేడెక్కింది.
- కొందరు మంత్రుల శాఖలు మార్చే అవకాశం ఉందన్న ప్రచారం జోరందుకుంది.



హైదరాబాద్

తెలంగాణ మంత్రిమండలి మార్పులు, చేర్పులపై ఉత్కంఠ కొనసాగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ అధిష్ఠానంతో చర్చించనున్నట్లు సమాచారం. దీంతో జరగబోయేది కేబినెట్ విస్తరణా? శాఖల మార్పులా? లేదంటే మొత్తం ప్రక్షాళనా? అనే ఉత్కంఠ మొదలైంది. ఏ క్షణం ఏం జరుగుతుందోననే టెన్షన్‌లో ఇటు మంత్రులు.. అటు ఆశావహులు కనిపిస్తున్నారు. కొండా సురేఖ బర్తరఫ్ నేపథ్యంలో కాంగ్రెస్ రాజకీయం మరింత వేడెక్కింది. ఈ ఎపిసోడ్‌పై మూడ్ ఆఫ్ ఎమ్మెల్యేల నివేదికకు సీఎం రేవంత్ - మిగతా3లో



## ఢిల్లీని ముంచెత్తిన కుండపోత వర్షం..

- జలదిగ్బంధంలో ఎయిర్‌పోర్ట్
- దేశ రాజధానిలో భారీ వర్షపాతం నమోదు
- విమాన సేవలకు తీవ్ర అంతరాయం, 400కు పైగా ఫ్లైట్స్ ఆలస్యం
- 9 విమానాలను జైపూర్, లక్నో, అహ్మదాబాద్‌కు దారి మళ్లింపు
- ప్రయాణికులకు హెచ్చరికలు జారీ చేసిన ఇండిగో, ఎయిర్ ఇండియా
- ఢిల్లీకి రెడ్ అలర్ట్ ప్రకటించిన భారత వాతావరణ శాఖ

మహాన్ న్యూస్

## టి వై జె ఎఫ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా చెల్మెడ అనిల్ కుమార్ నియామకం



**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 4** లిసంగారెడ్డి:లి తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టి వై జె ఎఫ్) రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా చెల్మెడ అనిల్ కుమార్ నియమితులయ్యారు. టి వై జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు లిడా. తనుగుల జితేందర్ రావులి ఆదేశాల మేరకు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లిషేక్ మెహబూబ్‌లి ఆధ్వర్యంలో చెల్మెడ అనిల్ కుమార్‌ను రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమించారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, యువ జర్నలిస్టుల సంక్షేమం కోసం టి వై జె ఎఫ్ మరింత బలోపేతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఫెడరేషన్ అభివృద్ధికి కృషి చేయాలని చెల్మెడ అనిల్ కుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో లిటి వై జె ఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కామగల్ల నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్ గుప్తా, పట్టణ ఉపాధ్యక్షులు మహేందర్‌లి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి మంత్రి అగస్త్య నారాయణ మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద గారు.




**మహాను న్యూస్ సెప్టెంబర్ 4 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం సత్య గౌరీ కన్వెన్షన్ హాలులో సూరారం 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ గారి మనుమడు చిన్నారి మంత్రి అగస్త్య నారాయణ మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజుగారు బి ఆర్ ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గారు మాజీ కార్పొ రేషన్ సభ్యులు బాపు మల్లు గారు ఈ సందర్భంగా చిన్నారిని వారు ఆశీర్వదించినారు ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు డివిజన్ ప్రెసిడెంట్ మాజీ కార్పొరేటర్లు నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా భైంసా మండలంలోని మాంజ్రి గ్రామంలో వి.వో. భవనం భూమి పూజ.



**నిర్మల్ జిల్లా మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక భైంసా మండల ప్రతినిధి.నల్లోల్లా లక్ష్మణ్.** ఈ రోజు భైంసా మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పాటిల్ వి.వో.భవన భూమి పూజ చేయడం జరిగింది. తెలంగాణముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలందరికీ అందేలా చర్యలు తీసు. కుంటున్న ప్రభుత్వ అధికారులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, తెలంగాణ ప్రభుత్వం మహిళా సంఘాలకు వి. వో.భవనాలు, ముంజూరు చేయడం జరిగింది. దీనితో పాటు అంగన్వాడీ కేంద్రం భవనాలు, ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీ గోడను నిర్మించబడ్డాయి. కొత్తగా అయిన గ్రామ పంచాయతీలకు భవనాలు మంజూరు చేయడం జరిగింది.ఈరోజుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి దినములు కావడం జరుగుతుంది.అదేవిధంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో చదువు కునే విద్యార్థినులకు, ప్రైవేటు రంగంలో పని చేస్తున్న మహిళకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో మహిళలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు విద్యుత్ సౌకర్యం తక్కువ ఖర్చుతో కూడిన విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం జరుగుతుంది.దీనిలో భాగంగా కుబీర్ మండలంలోనే అత్యధికంగా దాదాపుగా 400 వందల అప్లికేషన్లు రావడంతో రాష్ట్రంలోనే 3వ స్థానంలో ఉంది.అలాగే రైతులకు సన్నవరి పంటకు అదనంగా బోనస్ ఇవ్వడం జరుగుతుంది.అంతేగాకుండా గత 20 సంవత్సరాల క్రితం నిలిచిపోయిన ఆహార భద్రత కార్డు లేని వారికి అర్హులైన తెల్ల రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుంది.ఈ విధానం నిరంతరాయంగా సాగుతూనే ఉంటుంది. ఈ ప్రభుత్వం తెల్లరేషన్ కార్డు ఉన్న వారికి సన్న బియ్యం ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది.డ్వాక్రామహిళలకు 5 నుంచి 10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడం తోపాటు, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించడం జరుగుతుంది.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం జరుగుతుంది.అలాగే ఉపాధ్యాయులను పెంచడం ద్వారా విద్యా వ్యవస్థను మరింత ముందుకు తీసుకు వెళ్ళడం జరుగుతుంది.రాష్ట్రఅభివృద్ధికి ముందుకు వస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు. వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్,కాంగ్రెస్ మైనారిటీ సీనియర్ నాయకులు మొహమ్మద్ ఆబెద్ తెలంగాణ రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సంగారెడ్డి లో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది..

## ఎం నవీన్ తెలంగాణ ఇంచార్జ్.





ఈరోజు రామచంద్రపురం డివిజన్ సాయి నగర్ కాలనీ అధ్యక్షులు రవి కిరణ్ గౌడ్ మరియు వారి కార్యవర్గ సభ్యులు అందరూ కలిసి రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్ప నగేష్ గారి రామచంద్ర రెడ్డి నగర్ కాలనీ నివాసంలో కలిసి తమ కాలనీలలో ఉన్న పలు సమస్యల గురించి మాట్లాడే సమస్యలను వినతి పత్రం రూపంతో అందించారు వినతి పత్రంలో తమ కాలనీ లో ఉన్న సమస్యలు అనగా సొసైటీ కార్యాలయం నిర్మాణం అపార్ట్మెంట్ పక్కన కాలనీ స్థలంలో ఓపెన్ జిమ్ పార్కు వీధిదీపాలు నేషనల్ హైవే ద్వారా అన్ని రోడ్ నెంబర్ 182838 కనెక్షన్స్ రోడ్ బెల్ మౌత్ కరెంట్ స్తంభాలు జలమండలి ద్వారా సక్రమంగా మంచినీటి సరఫరా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్లైన్ బస్ డిపో రోడ్డు వైనింగ్ ద్విచక్ర వాహనాల అక్రమ పార్కింగ్ మరియు ఇతర ఇతర సమస్యల వివరించారు. అందుకుగాను మాజీ కార్పొరేటర్ గారు సానుకూలంగా స్పందించి తెలిపిన సమస్యల పరిష్కారాన్ని కి తన వంతు సహాయంగా ప్రతి ఒక్క విభాగ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని తెలపడం జరిగింది.

## కిస్టాపూర్‌లో గోదాముకు భూమిపూజ. నర్సింహనగర్ తండాలో ఇందిరమ్మ ఇళ్లకు గోదాము నిర్మాణానికి శ్రీకారం...



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ :01-9-2026**దనిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. లోకేశ్వరం మండలంలో అభివృద్ధి పనులకు ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గారు భూమిపూజ...లోకేశ్వరం మండలంలో అభివృద్ధి పనులకు ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గారు శ్రీకారం చుట్టారు. శుక్రవారం కిస్టాపూర్ గ్రామంలో గోదాము నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో గోదాముల నిర్మాణంతో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు పండించిన ధాన్యం, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను సురక్షితంగా నిల్వ చేసుకునేందుకు గోదాములు ఉపయోగపడతాయని, పంటను వెంటనే తక్కువ ధరకు విక్రయించాల్సిన పరిస్థితి తగ్గుతుందని పేర్కొన్నారు. అవసరమైన సమయంలో పంటను విక్రయించుకునే అవకాశం కలగడంతో రైతులకు మెరుగైన ధర లభించేలా గోదాములు దోహదపడతాయని అన్నారు.అనంతరం నర్సింహనగర్ తండాలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అలాగే కొత్తగా నిర్మించనున్న మరో ఇందిరమ్మ ఇంటికి భూమిపూజ చేశారు. తండాలో గోదాము నిర్మాణానికి కూడా భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయడంతో పాటు రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌పై అవమానకర వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి




**మహాన్ న్యూస్,దుబ్బాక, సెప్టెంబరు 4:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అవమానకర వ్యాఖ్యలు చేశారంటూ హమారా ప్రసాద్ అలియాస్ నాగులపురం వరప్రసాద్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జాతీయ మాల మహానాడు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు దుబ్బాక సర్కిల్ ఇన్‌స్పెక్టర్, ఎస్‌హెచ్‌ఓకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు, రాష్ట్ర పొలిట్‌బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, రాష్ట్ర సాంస్కృతిక కన్వీనర్ ఎలుక దేవయ్య సూచనలతో ఈ ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. సోషల్ మీడియా, టీవీ ఇంటర్వ్యూలలో అంబేద్కర్, రాజ్యాంగంపై అభ్యంతరకరంగా, వక్రీకరణతో వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి కాల్వ నరేష్ మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన మహనీయుడని అన్నారు. రాజ్యాంగం, రాజ్యాంగ నిర్మాతపై అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. సామాజిక సామరస్యానికి భంగం కలిగించేలా, ప్రజల మనోభావాలను కించపరిచేలా వ్యాఖ్యలు చేసినట్లయితే పోలీసులు ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి విచారణ చేపట్టాలని కోరారు. ఆరోపణలు విచారణలో నిర్ధారణ అయితే వర్తించే చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర జాతీయ మాల మహానాడు తరఫున విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు ఆస ముత్యం, బావాజీ రమేష్, ఐత స్వామి, లచ్చపేట నర్సింలు, బావాజీ పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఏఐటీయూసీ తెలంగాణ 4వ రాష్ట్ర మహాసభలు

సెప్టెంబర్ 6, 7, 8 తేదీల్లో కరీంనగర్‌లో నిర్వహణ..




**మహా న్యూస్ సంగారెడ్డి రిపోర్టర్ మహేందర్ సెప్టెంబర్ 4** అఖిల భారత కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలు సెప్టెంబర్ 6, 7, 8 తేదీల్లో కరీంనగర్‌లోని పద్మనాయక కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించనున్నట్లు ఏఐటీయూసీ నాయకులు తెలిపారు. కార్మికులు, కర్షకులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, అసంఘటిత రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి హక్కుల పరిరక్షణ, కనీస వేతనాల అమలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత తదితర అంశాలపై మహాసభల్లో విస్తృతంగా చర్చించనున్నారు. 1886లో అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు 8 గంటల పని దినం కోసం చేసిన పోరాటం ప్రపంచ కార్మిక ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిందని, అనంతరం కార్మిక హక్కుల సాధన కోసం అనేక ఉద్యమాలు జరిగాయని ఏఐటీయూసీ నాయకులు పేర్కొన్నారు. భారతదేశంలో కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ అనేక దశాబ్దాలుగా పోరాటాలు నిర్వహిస్తూ వస్తోందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్మికులకు కనీస వేతనాలు, పని భద్రత, పెన్షన్, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించడంతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని మహాసభలు డిమాండ్ చేయనున్నాయి. కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ భవిష్యత్‌లో చేపట్టాల్సిన ఉద్యమ కార్యాచరణపై కూడా మహాసభల్లో నిర్ణయాలు తీసుకోనున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఏఐటీయూసీ నాయకులు, ప్రతినిధులు, కార్మికులు పెద్ద సంఖ్యలో ఈ మహాసభలకు హాజరుకానున్నారు. ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని కార్మికులు, ఉద్యోగులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలకు నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి.యూసుఫ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం.ఎ.రెహ్మాన్, జిల్లా కార్యదర్శి వెంకటరాజం, జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్ కుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు..

## చిత్రపటంలో శ్రీ కొలను హనుమంత రెడ్డి, మైసి గారి శ్రీనివాస్.

**మేడ్చల్ విలేఖరి కుర్ర రవీందర్ గౌడ్ మహాన్ న్యూస్ సెప్టెంబర్ 4.** ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి మరియు బహుదూర్ పల్లి ప్రాంతవాసులకు శ్రీకృష్ణ అష్టమి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కుత్బుల్లాపూర్ ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కొలను హనుమంతరెడ్డి మరియు బౌదురుపల్లి మాజీ సర్పంచ్ శ్రీమైసి గారి శ్రీనివాస్ మరియు క్రియాశీల నాయకులు.




## ఘనంగాఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ జన్మదిన వేడుకలు



ఎన్టీఆర్ జిల్లా నందిగామ మహాన్ న్యూస్ ఇంచార్జ్ నందిగామ నియోజకవర్గం లోని కంచికచర్ల పట్టణంలోని పట్టణ అధ్యక్షులు వేమా.సురేష్ గారి ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ జన్మదిన వేడుకలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.

## ఘనంగాఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ జన్మదిన వేడుకలు



ఎన్టీఆర్ జిల్లా నందిగామ మహాన్ న్యూస్ ఇంచార్జ్ నందిగామ నియోజకవర్గం లోని కంచికచర్ల పట్టణంలోని పట్టణ అధ్యక్షులు వేమా.సురేష్ గారి ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ జన్మదిన వేడుకలు వైఎస్ఆర్

మహాన్ న్యూస్

## మంత్రి దామోదర రాజనర్సింహ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆందోల్ కాంగ్రెస్ నాయకులు



**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 4** ఆందోల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు 16 వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్,కాంగ్రెస్ మైనారిటీ సీనియర్ నాయకులు మొహమ్మద్ ఆబెద్ తెలంగాణ రాష్ట్ర వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సంగారెడ్డి లో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది..

## కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రేవంత్ తట్టుకోలేరు

**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 4** హరీశ్ రావు, కేటీఆర్ సభలో అడుగుపెడితే మంత్రులకు ముచ్చెమటలు వృద్ధులు, మహిళలు, వికలాంగులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: మీూా చింత ప్రభాకర్ సంగారెడ్డిలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా ఎన్నికల ముందు ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు ఆ హామీల అమలులో "మాటలు కోటలు దాటుతున్నాయి.. చేతలు గడప దాటడం లేదు" అన్న చందంగా వ్యవహరిస్తోందని మీూా చింత ప్రభాకర్ విమర్శించారు.



వృద్ధులు, మహిళలు, వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నిరసన ధర్నా నిర్వహించింది. కేసీఆర్ వస్తే రేవంత్‌కు తట్టుకోలేరు.. అసెంబ్లీలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అడుగుపెడితే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పలేని పరిస్థితి వస్తుందని బీఆర్ఎస్ చింత ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇప్పటికే హరీశ్‌రావు, కేటీఆర్ సభలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటేనే ముఖ్యమంత్రి, మంత్రులు "నోట్లో నాలుక లేనట్టుగా.. సమాధానం కోసం తడబడుతున్నారని" ఎద్దేవా చేశారు. "చెప్పేది శ్రీరంగనీతులు.. చేసేది తలకిందుల పనులు" అన్నట్టుగా కాంగ్రెస్ పాలన సాగుతోందని విమర్శించారు. ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా ఎదురుదాడికి దిగడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. వృద్ధులకు రూ.4,000 పింఛన్ హామీ ఏమైంది? ఎన్నికల సమయంలో వృద్ధులకు నెలకు రూ.4,000 పింఛన్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని బీఆర్ఎస్ నాయకులు గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా వృద్ధులను నిరాశకు గురిచేస్తోందని ఆరోపించారు. "మాట ఇచ్చి మడమ తిప్పడం ప్రజలకు ఆమోదయోగ్యం కాదు.." అని పేర్కొంటూ, వృద్ధులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు రూ.2,500 ఎక్కడ? మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం అందిస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిందని తెలిపారు. మహిళలకు నెలనెలా రూ.2,500 అందిస్తామన్న హామీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. "ఆడబిడ్డల ఓట్లతో అధికారంలోకి వచ్చి.. ఆడబిడ్డలకే ఇచ్చిన మాటను మరిచిపోతే ప్రజలు చూస్తూ ఊరుకోరు" అని హెచ్చరించారు. వికలాంగులకు రూ.6,000 పింఛన్ హామీ ఏమైంది? వికలాంగులకు నెలకు రూ.6,000 పింఛన్ ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. ఆ హామీని అమలు చేయకుండా వికలాంగులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. వికలాంగులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఒక మాట.. అధికారంలోకి వచ్చాక మరో మాటా? "ఎద్దు పోయిన తర్వాత గోతులు తవ్వినట్టుగా.. అధికారంలోకి వచ్చాక హామీలను పక్కన పెట్టడం సరికాదు" అని విమర్శించారు. వృద్ధులు, మహిళలు, వికలాంగులు కాంగ్రెస్‌పై నమ్మకంతో ఓటు వేశారని, ఇప్పుడు అదే ప్రజలకు ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. "హామీలు అమలు చేసే వరకు పోరాటం ఆగదు" వృద్ధులకు రూ.4,000 పింఛన్, మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, వికలాంగులకు రూ.6,000 పింఛన్ వంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎచీ+టాం రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ళ రాజేందర్ రెడ్డి, మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, డాక్టర్ శ్రీహరి, మందుల వరలక్ష్మి, జుబేదా, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణుడి వేషధారణలో చిన్నారుల సందడి

**మహాన్ న్యూస్,దుబ్బాక, సెప్టెంబరు 4:**



శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా దుబ్బాక మండలంలోని వివిధ గ్రామాల్లో శు క్రవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయాలు, పాఠశాలలు, ఇళ్ల వద్ద ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి చిన్నారులతో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. చిన్నారులను శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో ముస్తాబు చేయడంతో గ్రామాల్లో పండగ సందడి నెలకొంది.కృష్ణాష్టమిని పురస్కరించుకుని తల్లిదండ్రులు తమ చిన్నారులను ఎంతో ముచ్చటగా అలంకరించారు. చిన్నారులకు నెమలి పింఛం, వేణువు, కిరీటం ధరింపజేసి బాలకృష్ణుడి రూపంలో తయారు చేశారు. మరికొందరు చిన్నారులను రాధ, గోపికల వేషధారణలో ముస్తాబు చేశారు. సంప్రదాయ దుస్తుల్లో చిన్నారులు చూపరులను ఆకట్టుకున్నారు.గ్రామాల్లోని ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీకృష్ణుడికి అభిషేకాలు, అర్చనలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కొన్ని ప్రాంతాల్లో చిన్నారులతో ఉట్టి కొట్టే కార్యక్రమాలను నిర్వహించారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనడంతో వేడుకలు సందడిగా సాగాయి. పాఠశాలల్లోనూ కృష్ణాష్టమి వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు శ్రీకృష్ణుడి జన్మవృత్తాంతం, ఆయన బోధనలు, గీతాసారంలోని ముఖ్యాంశాలను వివరించారు. చిన్నారులు కృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తిగీతాలు, నృత్య ప్రదర్శనలతో అలరించారు.బాలకృష్ణుడి వేషధారణలో చిన్నారులు వేణువు పట్టుకుని, నెమలి పింఛం ధరించి సందడి చేయగా.. తల్లిదండ్రులు, గ్రామస్థులు వారిని ఆసక్తిగా తిలకించారు. చిన్నారుల వేషధారణతో ఆయా ప్రాంతాల్లో పండగ వాతావరణం నెలకొంది. కృష్ణాష్టమి సందర్భంగా గ్రామాల్లో ఆధ్యాత్మికతతో పాటు చిన్నారుల సందడితో నూతన శోభ సంతరించుకుంది.శ్రీకృష్ణుడి బాల్య లీలలను గుర్తుచేసుకుంటూ భక్తులు భక్తిశ్రద్ధలతో వేడుకల్లో పాల్గొన్నారు. చిన్నారుల వేషధారణ కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు చిన్నారులను అభినందించారు.

## చిత్రపటంలో బిజెపి నాయకులు శ్రీ ఈటల రాజేందర్, శ్రీరామ్ చంద్ర రావు, .




**మహాను న్యూస్ సెప్టెంబర్ 4** పత్రిక విలేకరి కుర్ర రవీందర్ గౌడ్. వేదిక ఇంద్ర పార్క్-- సెప్టెంబర్ 5 తేదీన చేపడుతున్న దీక్షకు,.... భూమి హక్కుల కోసం బిజెపితో కలిసి పోరాడుదాం. మీ భూములను నిషేధిత జాబితాలో చేర్చిన ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా పోరాడుదాం అందరూ ఆహ్వానితులే.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,

కేవీఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్‌రావు



**మహాన్ న్యూస్,:సిద్దిపేట,సెప్టెంబరు 4:**సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బైరి అంజయ్య కన్వెన్షన్ హాల్‌లో అడప దేవకి--దేవేందర్ దంపతుల కుమారుడు రాకేష్ జయేంద్ర రాజ్--స్వాతి రిసెప్షన్ వేడుక శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కేవీఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్‌రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా వధూవరులకు శు భాకాంక్షలు తెలిపి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేవీఆర్ ఫౌండేషన్ సభ్యులు, కుటుంబసభ్యులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ జన్మదిన వేడుకలు



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ మహాన్ న్యూస్ ఇంచార్జ్ నందిగామ నియోజకవర్గం లోని** కంచికచర్ల పట్టణంలోని మండల పరిషత్ ఎంపీపీ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ జన్మదిన వేడుకలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ శాసన మండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని భగవంతుడు ఆయనకు నిండు నూరేళ్లు ఆయుష్ ఇవ్వాలని మనసారా ఆకాంక్షించారు అనంతరం కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలకు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బండి మల్లికార్జున్ రావు నాయకులు కాలవ వాసుదేవరావు, కాలవ వెంకటేశ్వరరావు (పెదబాబు) రాయల నరసింహారావు, మాడుగుల మధుబాబు, జంగా సంతోష రావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగాఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ జన్మదిన వేడుకలు



ఎన్టీఆర్ జిల్లా నందిగామ మహాన్ న్యూస్ ఇంచార్జ్ నందిగామ నియోజకవర్గం లోని కంచికచర్ల పట్టణంలోని పట్టణ అధ్యక్షులు వేమా.సురేష్ గారి ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ జన్మదిన వేడుకలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.

## సంపన్న వర్గాల లీడర్ కొరవి కృష్ణ స్వామి.

సెప్టెంబర్ 04 -09 -2026 శుక్రవారం.



**ఎం నవీన్ తెలంగాణ ఇంచార్జ్.** ఆ వీరుడు గొప్ప స్వతంత్ర సమరయోధుడు పత్రికేయుడు రచయిత విద్యావేత్త బహుముఖ ప్రజ్ఞశీలి.. ఆ మహనీయుడి కృతజ్ఞతోనే హైదరాబాద్ మాస్టర్ ప్లాన్.. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం కలిసికట్టుగా ముందుకు కదిలి బలపడతాం నీలం మాత్రం ముదిరాజ్ చిట్కుల్ లో ఘనంగా కృష్ణాష్టమి జయంతి వేడుకలు... శుక్రవారం కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి పురస్కరించుకొని చిట్కుల్లో ఎన్ఎంఆర్ క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన నీలమ్మలు హైదరాబాద్ నగర మేయర్గా పనిచేసే ఆయన ముందుచూపుతోని చేసిన నగర మాస్టర్ ప్లాన్ చిరస్థాయిగా నిలిచిపోయింది అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నిల మధురాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగుల ముద్దుబిడ్డ మహానేత కొరివి కృష్ణ స్వామి అని ఆయన ఒక గొప్ప స్వతంత్ర సమరయోధులు రచయిత పత్రికేయుడు విద్యావేకా బహుముఖ ప్రజ్ఞాశీలి అని ఆయన బహుజనుల పక్షాన ఉండి వారి అభివృద్ధికి ఎంతో కృషి చేశాడన్నారు. ఆ మహానేత ఆశయాలను ఆయన స్ఫూర్తితో మనమంతా కలిసి ముందుకు తీసుకెళ్దాం అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ మాసం సందర్భంగా వదిన మరదళ్ల ఆత్మీయ గాజుల సంబరం



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ :03-9-2026 నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. శ్రావణ మాసం.. ఆడపడుచులకు అత్యంత పవిత్రమైన మాసం. ఈ మాసంలో ముత్తైదువులు గాజులు ధరించడం అనాదిగా వస్తున్న మన తెలుగు సంప్రదాయం. ముఖ్యంగా వదిన మరదళ్లు ఒకరికొకరు గాజులు తొడగడం వెనుక ఎంతో ఆత్మీయ అనుబంధం దాగి ఉంది. పార్వతీదేవి శివుని కోసం శ్రావణ మాసంలోనే తపస్సు చేసి, గాజులు ధరించి పూజలు చేసిందని పురాణాలు చెబుతున్నాయి. అందుకే ఈ మాసంలో గాజులు ధరించే మహిళలకు సకల సౌభాగ్యాలు, దీర్ఘ సుమంగళి యోగం కలుగుతుందని పెద్దల నమ్మకం. పెళ్లి తర్వాత పుట్టింటికి దూరమైన ఆడపడుచును శ్రావణ మాసంలో వదినమ్మ ప్రేమతో ఆహ్వానించి, కొత్త గాజులు, పసుపు కుంకుమలతో సత్కరించడం మన సంస్కృతిలో భాగం. ఇది వదిన మరదళ్ల మధ్య ప్రేమానురాగాలను పెంపొందించే గొప్ప సంప్రదాయం. ఆకుపచ్చ గాజులు సౌభాగ్యానికి, ఎరుపు గాజులు శక్తికి ప్రతీక. గాజుల సవ్వడి ఇంట్లో సంతోషాన్ని, పాజిటివ్ ఎనర్జీని నింపుతుంది. ఈ ఆచారం కేవలం అలంకరణ మాత్రమే కాదు.. మన కుటుంబ బంధాలకు, సంస్కృతికి నిదర్శనం. ఇట్లు మీ శ్రేయోభిలాషి

## సంగారెడ్డిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు






**మహాన్ న్యూస్ సంగారెడ్డి రిపోర్టర్ మహేందర్** వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంగారెడ్డి: సంగారెడ్డి పట్టణంలో మురళీకృష్ణ ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధా వేషధారణలో అలరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. కార్యక్రమ ప్రాంగణం భక్తి శ్రద్ధలతో సందడిగా మారింది. కృష్ణాష్టమి సందర్భంగా శ్రీకృష్ణుడి జీవిత సందేశాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని, ధర్మం, సత్యం, మానవత్వం వంటి విలువలను ఆచరించాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సూచించారు. ప్రజలందరికీ శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, నిర్వాహకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మహాన్ న్యూస్

## , మిస్రిలాల్ గంగ్వాల్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్


మిశ్రీలాల్ గంగవాల్‌తో పాటు జాకీర్ హుసేన్ మరియు ఇండోర్‌లో మంత్రి నారాయణ్ ప్రసాద్ శుక్లా

ఈరోజు స్వర్గస్తులు మిస్రిలాల్ గంగ్వాల్ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం మిశ్రిలాల్ గంగవాల్ మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఒక భారతీయ రాజకీయ నాయకుడు ఆయన భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో సభ్యులు మిత్రులాల్ గంగ్వాల్ పుట్టింది, 7 అక్టోబర్ 1902 జన్మస్థలము సోన్ కచ్ ఇండో రాష్ట్రం బ్రిటిష్ ఇండియా భారతదేశం మరణము, 4 సెప్టెంబర్ 1981 వయస్సు 78 సంవత్సరములు ఇండోర్ మధ్యప్రదేశ్ భారత దేశంలో మరణించినాడు ఇతర పేర్లు భయ్యా కాక సాబ్ మాల్వాకే గాంధీ క్రియాశీల సంవత్సరాలు 1925 నుండి 1980 వరకు రాజకీయ పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ మిస్రిలాల్ గంగ్వార్ 1902 అక్టోబర్ 7న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని దేవాస్ జిల్లా సూన్ కచులు ఎన్నోర్కు చెందిన జైన వ్యాపారవేత్త బాల్చంద్ గంగ్వాల్ దంపతులకు జన్మించినాడు 14 ఏళ్ల వయసులోనే ఆయన తన పాఠశాల ఇండోర్లోని శ్రీ త్రిలోక్ చంద్ర జైన్ హయ్యర్ సెకండరీ స్కూల్ విద్యార్థి కమిటీ చైర్మన్ అయ్యాడు 1945 సంవత్సరంలో ఆయన ఇండోర్ రాజ్య ప్రజా మండల్ అధినేతకు అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు సామాజిక సేవపై ఆయనకున్న ఆసక్తి ఆయన్ని రాజకీయాల్లోకి నడిపించింది ఆయన భారత జాతీయ కాంగ్రెస్లో చేరారు 1952 మధ్య భారత్ శాసనసభ ఎన్నికల తర్వాత ఆయన బాగ్లి శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ ఎమ్మెల్యే అయ్యారు ఆయన, 3 మార్చ్ 1952 నుండి మధ్యభారత్ రాష్ట్రానికి మాజీ ముఖ్యమంత్రిగా పని చేసినాడు మరియు 15 ఏప్రిల్ 1956లో ఆయన మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక మంత్రి అయ్యారు 1959 సంవత్సరంలో ఆయన ఆర్థిక ప్రత్యేక రెవెన్యూ ఆర్థిక శాస్త్రం మరియు గణాంకాల మంత్రిగా పనిచేశాడు మరియు ఆహార పౌర సంబంధాల మంత్రిగా కూడా పనిచేశాడు మరియు తరువాత సంవత్సరాలలో మధ్యప్రదేశ్ ప్రభుత్వంలో అనేక పోర్టు పోలియోలకు మంత్రి అయ్యాడు ఆయన అఖిలభారత కాంగ్రెస్ కమిటీలు సభ్యుడిగా మరియు అజ్మీర్ మారువారా ప్రాంతీయ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పనిచేశాడు శ్రీ గంగ్వాల్ ఇండోర్ రాజా ప్రజా మండల్ మరియు అనేక సామాజిక వాణిజ్య సంస్థలతో కూడా సంబంధం కలిగి ఉన్నాడు ఆయన కుమారు నరేంద్ర గంగువాల్ మధ్యప్రదేశ్ ప్రభుత్వంలోని ఎన్ వి డి ఏ లో రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్టిఐ గా పని చేస్తూ 2008లో దేశభక్తి జాగరన్ అభియాన్ ఉద్యమాన్ని ప్రారంభించాడు ఇండోర్లోని బస్టాండ్ లో ఒక దానిని అతని పేరు మీద గంగ్వాల్ బస్టాండ్ అని పేరు పెట్టారు ఈరోజు మిశ్రీ లాల్ గంగ్వాల్ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోరి కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భారత్ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు అందరికీ సుపరిచితుడు మీ కర్నాటి

## వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి**





సంగారెడ్డి ఓల్డ్ బస్టాండ్ లోని రాం మందిర్ లో ప్రతి ఏటా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న వేడుక స్వయంగా భజన చేస్తూ ఊరేగింపులో పాల్గొన్న టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి రాం మందిర్ లో ఆవరణలోని కృష్ణుడి ఆలయంలో కృష్ణుడి విగ్రహం ఊయలలో వేసి డోలారోహణం కార్యక్రమంలో పాల్గొన్న జగ్గారెడ్డి కృష్ణాష్టమి సందర్భంగా రామ్ మందిర్ పుర వీధుల్లో భజన చేస్తూ ఉట్టీ కొట్టే 12 కుండలతో ప్రత్యేక ఊరేగింపు భజన ఊరేగింపు అనంతరం రామ్ మందిర్ గుడి, కమాన్ వద్ద ఘనంగా ఉట్టి కొట్టే కార్యక్రమం కార్యక్రమంలో పాల్గొని ఉట్టి కొట్టిన జగ్గారెడ్డి కార్యక్రమం లో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా ఇజజ ప్రెసిడెంట్ నిర్మలా జగ్గారెడ్డి, కుమార్తె జయారెడ్డి, కుమారుడు భరత్ సాయి రెడ్డి, భారీ సంఖ్యలో హాజరైన భక్తులు

## విద్యార్థిని వేధించిన యువకులు. సంగారెడ్డి జిల్లా




**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 4** ఓ విద్యార్థినిని ఇద్దరు బెదిరించి ఆమె వద్ద ఉన్న సెల్ ఫోన్ ను లాక్కొని వెళ్లిపోయిన సంఘటన సంగారెడ్డి పట్టణంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పుల్కల్ మండలం మిన్పూర్ గ్రామానికి చెందిన ఓ విద్యార్థిని తార డిగ్రీ కళాశాలలో బిజెడ్సి రెండో సంవత్సరం చదువుతోంది. ఈ నెల 3న మధ్యాహ్నం 2.30 ప్రాంతంలో ఆమె లైబ్రరీలో ఒంటరిగా ఉంది. అదే సమయంలో ఇద్దరు యువకులు ముఖానికి మాస్క్ ధరించి వచ్చి ఆమె వద్ద ఉన్న ఫోను ఇవ్వాలంటూ బెదిరించారు. యువతి నిరాకరించడంతో చేతులు కట్టేసి నోట్లో బట్టను కుక్కి ఆమె వద్ద ఉన్న సెల్ ఫోన్లు లాక్కొని వెళ్లిపోయినట్లు యువతి వాపోయింది. కాగా విద్యార్థిని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఈ సంఘటనలో ఇద్దరు యువకులు కళాశాలలోకి నేరుగా అలా వచ్చి బెదిరించి ఫోను ఎత్తుకెళ్లడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఫోన్ చోరీ చేయడమే వారి ఉద్దేశమా..? లేక ఇంకా ఏదైనా జరిగి ఉంటుందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



**మహాన్ న్యూస్, దుబ్బాక,సెప్టెంబరు 4:** దుబ్బాక మున్సిపాలిటీ 8వ వార్డు ధర్మాజీపేటలో ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ సాయి కుమార్ గౌడ్ కుమార్తె నయనిక గౌడ్ 3వ జన్మదినం సందర్భంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆదేశాల మేరకు ఆధ్య కంటి ఆసుపత్రి--సిద్ధిపేట సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. డా. బాలకిషన్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో సుమారు 140 మంది కంటి పరీక్షలు చేయించుకోగా.. వారిలో 42 మందికి కంటి ఆపరేషన్ అవసరమని వైద్యులు సూచించారు. తొలివిడతగా నలుగురిని కౌన్సిలర్ సాయి కుమార్ గౌడ్ సహకారంతో ఆపరేషన్ల నిమిత్తం ఆసుపత్రికి పంపించారు. మరో 60 మందికి ఉచితంగా కంటి సంబంధిత మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేష్, వైస్ చైర్మన్ ఆస సులోచన--స్వామి, 7వ వార్డు కౌన్సిలర్ శోభారాణి, 9వ వార్డు కౌన్సిలర్ వనం రమేష్, బీజేపీ నాయకులు దూలం వెంకట్ గౌడ్, మాజీ పెద్దగుండవెల్లి ఎంపీటీసీ పరికీ రవి గౌడ్, అంబటి శివ ప్రసాద్ గౌడ్, దుద్దెడ సురేష్, వనం యాదగిరి, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.వైద్య శిబిరానికి సహకరించిన ఆధ్య కంటి ఆసుపత్రి వైద్యులు డా. బాలకిషన్, మాధవితో పాటు హేమంత్, కుమ్మరెంకు నవీన్‌కు కౌన్సిలర్ సాయి కుమార్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తానని ఆయన పేర్కొన్నారు.

## ఊరి అభివృద్ధే అసలైన గెలుపు

**దుంపలపల్లి అభివృద్ధికి రూ.20 లక్షల నిధులు**



**మహాన్ న్యూస్, ,దుబ్బాక, సెప్టెంబరు 4:** రాజకీయాలు ఎన్నికల వరకే.. గ్రామాభివృద్ధిలో ప్రజల హృదయాలను గెలుచుకోవడమే అసలైన విజయమని బీజేపీ సిద్దిపేట జిల్లా నాయకులు తొగుట రవీందర్ అన్నారు. దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని దుంపలపల్లి అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు తన సొంత నిధులతో మూడు సంఘాలకు రూ.20 లక్షల ప్రొసీడింగ్స్ మంజూరు చేయించినట్లు తెలిపారు.రజక సంఘానికి రూ.10 లక్షలు, గౌడ సంఘానికి రూ.5 లక్షలు, ఆర్యవైశ్య సంఘానికి రూ.5 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయి. ఎంపీ రఘునందన్‌రావు చేతుల మీదుగా ఆయా సంఘాల ప్రతినిధులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. గ్రామ ప్రజల సంక్షేమమే తన ధ్యేయమని రవీందర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిధులు మంజూరు చేయడంలో సహకరించిన ఎంపీ రఘునందన్‌రావుకు, సంఘాల పెద్దలకు, మిత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, రజక, గౌడ, ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు మద్ది సంతోష్, నాగరాజు, అనిల్, కార్తీక్, కొలిపాక మల్లయ్య, మద్ది రమేష్, అధికం బాలేశం గౌడ్, మద్ది వెంకటేశం, నల్ల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగాఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ జన్మదిన వేడుకలు



ఎన్టీఆర్ జిల్లా నందిగామ మహాన్ న్యూస్ ఇంచార్జ్ నందిగామ నియోజకవర్గం లో కంచికచర్ల పట్టణంలోని మండల పరిషత్ ఎంపీపీ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ జన్మదిన వేడుకలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ శాసన మండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని భగవంతుడు ఆయనకు నిండు నూరేళ్లు ఆయుష్ ఇవ్వాలని మనసారా ఆకాంక్షించారు అనంతరం కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలకు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బండి మల్లికార్జున్ రావు నాయకులు కాలవ వాసుదేవరావు, కాలవ వెంకటేశ్వరరావు (పెదబాబు) రాయల నరసింహారావు, మాడుగుల మధుబాబు, జంగా సంతోష రావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న సుశీల్ కుమార్ షిండే గారికి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్



ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న సుశీల్ కుమార్ షిండే గారికి అభినందనలు శుభాకాంక్షలు శు భాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం పూర్తి పేరు సుశీల్ కుమార్ శంభాజీరావు షిండే జననము, 4 సెప్టెంబర్ 1941 రోజున జన్మించినాడు జన్మస్థలము మహారాష్ట్ర సోలాపూర్ భారతదేశంలో జన్మించినాడు రాజకీయ నాయకుడు మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో హోం మంత్రిగా శక్తి శాఖ మంత్రిగా ఉన్నాడు 26 మే 2014 లోక్సభ సభాపతిగా కూడా పనిచేశాడు అంతకుముందు 18 జనవరి 2003 నుండి 2004 అక్టోబర్ వరకు మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేసినాడు అంతర్గత వ్యవహారాల మంత్రి శక్తి మంత్రిత్వ శాఖ మంత్రి ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ మహారాష్ట్ర ముఖ్యమంత్రి వివిధ పదవులు చేపట్టిన సుశీల్ కుమార్ షిండే గారి వ్యక్తిగత వివరాలు జాతీయత భారతీయుడు రాజకీయ పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఇతర రాజకీయ పార్టీలు యునైటెడ్ ఫ్రంట్ 1996 నుండి 2004 వరకు యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ 2004 ప్రస్తుతం పూర్వ విద్యార్థి దయానంద కళాశాల సోలాపూర్ శివాజీ విశ్వవిద్యాలయం ముంబై విశ్వవిద్యాలయం సోలాపూర్ విశ్వవిద్యాలయం సుశీల్ కుమార్ షిండే తన 82వ ఏళ్ల వయసులో 2023 అక్టోబర్ 25 తేదీన క్రియాశీల రాజకీయాల నుండి రిటైర్మెంట్ ప్రకటించాడు ప్రారంభ జీవితం విద్య షిండే , 4 తేదీన మహారాష్ట్రలోని సోలాపూర్ లో ఒక మరాఠీ కుటుంబంలో జన్మించినాడు షిండే సోలాపూర్ లోని దయానంద కళాశాలలో ఆర్ట్సో హానర్ డిగ్రీ తో పట్టబద్రుడు అయ్యాడు ఆ తరువాత కొంతకాలంలో శివాజీ విశ్వవిద్యాలయం పూణేలోని ఐ ఎల్ ఎస్ కళాశాలలో ఎల్ఎల్బి పూర్తి చేశాడు వ్యాసంగం షిండే సోలాపూర్ సెషన్ స్కూటీలు బై లిప్ గా జీవితాన్ని ప్రారంభించాడు అక్కడ 1957 నుండి 1965 వరకు పని చేసినాడు ఆ తరువాత మహారాష్ట్ర రాష్ట్ర పోలీసు విభాగంలో కానిస్టేబుల్ గా చేరి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్గా ఎదిగినాడు ఆ తరువాత తన నేర పరిశోధన గురువైన అముక్ రాజ్ పాటిల్ దగ్గర ఆరు సంవత్సరాల పాటు మహారాష్ట్రలో నేర పరిశోధన విభాగంలో పని చేసినాడు రాజకీయాలు షిండే భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడు ఈయన , 1978, 1980, 1985, 1990 లలో మహారాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యాడు 1992 జూలై నుండి 1998 మార్చి వరకు మన రాష్ట్ర నుండి రాజ్యసభకు ఎన్నికయ్యాడు 2002లో షిండే భారత ఉపరాష్ట్రపతి పదవికి పోటీ చేసి ఎన్డీఏ అభ్యర్థి బైరాన్ సింగ్ షెకావత్ చేతిలో పరాజయం పొందాడు 2003 నుండి 2004 వరకు మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసినాడు ఆంధ్రప్రదేశ్ గవర్నర్గా ఉన్న సుల్జార్ సింగ్ బర్నాల తమిళనాడు గవర్నర్గా నియమిత్రుల అయినప్పుడు 2004 అక్టోబర్ 30వ తేదీన ఆ స్థానంలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్గా నియమితులయ్యాడు గవర్నర్గా 2006 జనవరి 29 వరకు ఉన్నాడు షిండే 2006 మార్చ్ 20 తేదీన రెండవసారి మహారాష్ట్ర నుండి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు ప్రణబ్ ముఖర్జీ భారత రాష్ట్రపతిగా ఎన్నికైనప్పుడు ఆయన స్థానంలో షిండే లుక్ సభలు అధికార పక్ష నేతగా ఎన్నికయ్యారు 2006 నుండి 2012 వరకు షిండే కేంద్ర శక్తి మంత్రిత్వ శాఖ మంత్రిగా చేరాడు 2012లో హోం మంత్రిగా నియమితులయ్యాడు 2014 లోక్సభ ఎన్నికల్లో భారత జాతీయ పార్టీ అభ్యర్థి చేతిలో ఓడిపోయాడు విమర్శలు వివాదాలు 2012లో ఉత్తర భారతదేశ పవర్ గ్రేట్ విఫలమైన సందర్భంలో తనపై వచ్చిన విమర్శలను తిప్పికొడుతూ ఇలాంటి వైఫల్యం భారతదేశానికి మాత్రమే పరిమితమైనది కాదు గత కొద్ది సంవత్సరాల లో అమెరికా బ్రెజిల్ దేశాలు కూడా ఇటువంటి బ్లాక్ అవుట్లు ఎదుర్కొన్నాయి అని వ్యాఖ్యానించాడు ఈ సమస్య ప్రారంభమైన ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో అధికారులు గ్రేట్ పందు వేసవిలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ను తట్టుకోలేక విఫలమైందని వివరించారు ఉత్తర ప్రదేశ్ పవర్ కార్పొరేషన్ అధ్యక్షుడు అవినాష్ అవస్తి ఎండాకాలం డిమాండ్ ను ఎదుర్కోవడానికి ఇతర రాష్ట్రాలు తమకు కేటాయించిన దానికంటే ఎక్కువ విద్యుత్తును లాగడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని వివరించారు వ్యక్తిగత జీవితం సుశీల్ కుమార్ షిండే ఆయన భార్య ఉజ్వలకు ముగ్గురు కూతుర్లు ఈయన కూతురు ప్రణతిష్యండి. సోలాపూర్ సిటీ సెంట్రల్ శాసనసభ నియోజకవర్గము నుండి మహారాష్ట్ర శాసనసభకు ఎన్నికైనారు ఈరోజు సుశీల్ కుమార్ షిండే గారి జన్మదినం సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత్ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తండా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డ్గహిత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ కర్నాటి

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551

